# ఎన్నికలు జరిగే మండలాల్లో సెలవు

- 11న మొదటి విడత ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పోలింగ్
- ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు
- ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి
- పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

2




తెలుగు డిజిటల్ దినపత్రిక

సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, డిసెంబర్ 10, 2025 | సంపుటి-1 సంచిక-357 పేజీలు-10

The Largest Readers Local Digital Daily




# ప్రచారం బంద్
# ప్రలోభాలు షురూ

## ఒక్కో ఓటుకు రూ.1 నుంచి రూ 5 వేల వరకు పంచేందుకు ప్రణాళికలు

- ఇప్పటికే పల్లెల్లో మద్యం డంపు
- పట్టణాల్లో ఉండే ఓటర్లకు వల
- ముందస్తుగానే ఆన్ లైన్ పేమెంట్
- ఎక్కడ చూసినా సిట్టింగులే..
- ఒకరిని మించి ఒకరు ఖర్చు
- ముగిసిన మొదటి విడత ప్రచారం
- ఓటరు నాడిని పట్టేందుకు అభ్యర్థుల చివరి ప్రయత్నం

3

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నిర్వహించనున్న గ్రామ పంచాయతీలకు ప్రచారం ముగిసింది. 11 వతేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు చివరి అవకాశంగా ప్రలోభాలకు తెరలేపారు. నయానో భయానో ఎలాగైనా గెలిచితీరాలని డబ్బు, మద్యంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. ఏ వాడ ఓటర్లను ఆ వాడలో ప్రత్యేక సిట్టింగులు ఏర్పాటు చేసేందుకు మద్యం డంపింగ్ లు చేసి వారికి తాగినంత అందించేందుకు ఏర్పాట్లు చేశారు. జీవనోపాధి కోసం నగరాల్లో ఉన్న ఓటర్లకు ఫోన్ పే ఇతరత్రా ఆన్ లైన్ ద్వారా ముందస్తుగానే నగదును వారికి ముట్ట జెప్పే ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసుకున్నట్లు సమాచారం. గెలుపు కోసం అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఓటర్ ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఉత్కంఠగా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రిజర్వ్డ్ స్థానాల్లో మాత్రం పోటీ మామూలుగానే సాగుతున్న జనరల్, పరిశ్రమలు ఉండే గ్రామాల్లోని స్థానాల్లో మాత్రం పోటీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను తలపిస్తుంది.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



6

## కేసీఆర్ దీక్షా ఫలితమే
# తెలంగాణ

- కెసిఆర్ దీక్ష లేకుంటే డిసెంబర్ 9 ప్రకటన లేదు
- స్వరాష్ట్ర సాధనకు ప్రాణాలు పణంగా పెట్టిన మహానేత
- నేడు అబద్దాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది
- మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు
- సిద్దిపేట లో దీక్షా విజయ్ దివస్

## బీఆర్ఎస్ హయాంలోనే
# పల్లెల్లో అభివృద్ధి

- కేసీఆర్ పాలనను గుర్తుచేస్తున్న ప్రజలు.
- బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించండి.
- గ్రామాలను కాంగ్రెస్ సర్కారు పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- రైతులు, మహిళలు, యువతను సీఎం రేవంత్ మోసం చేశారు
- మోసం చేసిన కాంగ్రెస్‌కు పల్లె ఓటర్లు గుణపాఠం చెప్పాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్ రెడ్డి



4

బీఆర్ఎస్ హయాంలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గ్రామాలను ఆగం చేసుకోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు మెంబర్లను పంచా యతీ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరా రు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కులేదని పేర్కొన్నారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల నాయకులతో కలసి పాపన్నపేట మండలంలోని గాంధారిపల్లి, జయపురం, ఎల్లాపూర్, కొత్తపల్లి, అబ్లాపుర్, ఎన్కెపల్లి, సీతానగర్,కుర్తివాడ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



# తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్‌దే



- ఓ పక్క గ్రామ అభివృద్ధి
- మరోపక్క అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు
- కాళ్ళకల్ ల్లో ఇంటింటి ప్రచారం చేపట్టిన పురం మౌనిక ముదిరాజ్

**మనోహరాబాద్, డిసెంబర్ 9 (సిరి న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీంద్ర ముదిరాజ్ ఓటర్లకు వివరించారు. మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ తూముకుంట నర్సారెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తాను గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, లేడీస్ పర్సు గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను దశలవారీగా తీర్చడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని ఆమె వివరించారు. పేద, నిరుపేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుడతామన్నారు. గ్రామంలో చదువుకున్న యువతి, యువకులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం కృషి చేస్తామన్నారు. గడిచిన ఐదేళ్ల లో తాను మండల పరిషత్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రజలకు వివరించారు. అటు పదవి అనుభవం, ఇటు ప్రభుత్వ సహాయ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధిపరిచి, ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాలలో తోడుంటామని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యంగా అంగన్వాడి పాఠశాల బలోపేతానికి కృషి చేస్తామని, అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని తెలిపారు.

# ఎన్నికలు జరిగే మండలాల్లో సెలవు



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట, సిరి న్యూస్ :: ఈనెల 11వ తేదీన జిల్లాలోని గజ్వేల్, మర్కుక్, వర్గల్, జగదేవపూర్, ములుగు, దౌలతాబాద్ మరియు రాయపోల్ మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత ఏడు మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యా సంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కావున ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.



# ప్రచారం బంద్ ప్రలోభాలు షురూ

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నిర్వహించనున్న గ్రామ పంచాయతీలకు ప్రచారం ముగిసింది. 11 వతేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు చివరి అవకాశంగా ప్రలోభాలకు తెరలేపారు. నయానో భయానో ఎలాగైనా గెలిచితీరాలని డబ్బు, మద్యంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. ఏ వాడ ఓటర్లను ఆ వాడలో ప్రత్యేక సిట్టింగులు ఏర్పాటు చేసేందుకు మద్యం డంపింగ్ లు చేసి వారికి తాగినంత అందించేందుకు ఏర్పాట్లు చేశారు. జీవనోపాధి కోసం నగరాల్లో ఉన్న ఓటర్లకు ఫోన్ పే ఇతరత్రా ఆన్ లైన్ ద్వారా ముందస్తుగానే నగదును వారికి ముట్ట జెప్పే ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసుకున్నట్లు సమాచారం. గెలుపు కోసం అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఓటర్ ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఉత్కంఠగా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రిజర్వ్డ్ స్థానాల్లో మాత్రం పోటీ మామూలుగానే సాగుతున్న జనరల్, పరిశ్రమలు ఉండే గ్రామాల్లోని స్థానాల్లో మాత్రం పోటీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను తలపిస్తుంది.

**ఒక్కో ఓటుకు రూ.1 నుంచి రూ 5 వేల వరకు పంచేందుకు ప్రణాళికలు**

- ఇప్పటికే పల్లెల్లో మద్యం డంపు
- పట్టణాల్లో ఉండే ఓటర్లకు వల
- ముందస్తుగానే ఆన్ లైన్ పేమెంట్
- ఎక్కడ చూసినా సిట్టింగులే..
- ఒకరిని మించి ఒకరు ఖర్చు
- ముగిసిన మొదటి విడత ప్రచారం
- ఓటరు నాడిని పట్టేందుకు అభ్యర్థుల చివరి ప్రయత్నం

## సర్వం సిద్ధం చేసిన అధికారులు

ఈ నెల 11 గురువారం రోజున జరగనున్న ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయగా ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసిన ఎన్నికల కమిషన్ ఓటింగ్ సెంటర్లలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సర్వం సిద్ధం చేసింది.

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 09 (సిరి న్యూస్):** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నిర్వహించనున్న గ్రామ పంచాయితీలకు మంగళవారం సాయంత్రంతో తో ముగిసింది. 11 వ తేదీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు చివరి అవకాశంగా ప్రలోభాలకు తెరలేపారు. నయానో భయానో ఎలాగైనా గెలిచితీరాలని డబ్బు మద్యంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రిజర్వ్ స్థానాల్లో మాత్రం పోటీ మామూలు గానే సాగుతున్న జనరల్ స్థానాల్లో మాత్రం పోటీ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలను తలపిస్తుంది

### ప్రలోభాలకు సర్వం సిద్ధం

మొదటి విడతలో ఎన్నికలు జరుగనున్న గ్రామ పంచా యతీలలో ప్రచారం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు చివరి అస్త్రంగా ఓటర్లను ప్రలోభాలతో తమ వైపు ఓట్లు పడేలా చేసుకు నేందుకు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే మద్యం గ్రామాల్లో డంపు చేసుకుని పెట్టుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటుకు రూ 1 వెయ్యి నుంచి రూ 5 వేల వరకు పంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అందుకు సంబందించి ఓటర్ల జాబితాను తయారు చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా ఓటర్లకు చేరవేసేందుకు రంగం సిద్ధం చేశారు. దీంతో గ్రామాల్లో వాతావారణం ఒక్కసారి గా సైలెంటుగా మారిపోయింది. ఏ దారిలో ఓటరుకు డబ్బులు చేరవేయాలని అభ్యర్థులు చూస్తుంటే డబ్బులు ఎవరు పంచుతున్నారు అంటూ కొన్ని గ్రామాల్లో ఓటర్లు ఇప్పటికే వాకబు ప్రారంభించారు.

### పట్టణాల్లో ఉండే ఓటర్లకు వల

గ్రామాలను వదిలి జీవనోపాధికోసం పట్టణాలకు వలస వెళ్లిన ఓటర్లకు ముందునుంచే టచ్ లో ఉన్న అభ్యర్థులు వారిని గ్రామాలకు రప్పించి ఎలాగైనా ఓట్లు తమ ఖాతాలో వేసికునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ముందస్తుగా ఓటర్లు గ్రామాలకు వచ్చేందుకు వాహన సదుపాయాలు కల్పిస్తున్న అభ్యర్థులు ప్రత్యేకంగా వచ్చి తమకు ఓటు వేసినందుకు వారికి ముందస్తుగా ఫోన్ పే ఇతరత్ర ఆన్లైన్ ద్వారా ముందుగానే నగదును వారికి ముట్ట జెప్పే ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసుకున్నారు.

### పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం

పంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం ముగియడంతో ఓటర్లు సానుభూతిపరులను సిట్టింగులతో ఆకట్టుకుని ఓటర్లను చేజారకుండా ఉండేందుకు అభ్యర్థులు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఏ వాడ ఓటర్లను ఆ వాడలో ప్రత్యేక సిట్టింగులు ఏర్పాటు చేసేందుకు మద్యం డంపింగ్ లు చేసి వారికి తాగినంత మద్యం అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి పల్లెల్లో మద్యం ఏరులైపారుతుంది. ఈ రెండు రోజులు మద్యం ఎక్కువగా సరఫరా అయింది.ఈ వాతావరణం నేడు, రేపు రెం డు రోజుల పాటు అభ్యర్థులకు తప్పేలా లేదు. ముందుగా ఖర్చు పెట్టేందుకే ఆలోచించిన అభ్యర్థులు ఎన్ని కల సమయం దగ్గరపడటంతో ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులు ఒక్కరిని మించి మరొకరు ఖర్చు చేస్తూ డబ్బు మద్యం విచ్చలవిడిగా పంచేస్తున్నారు. దీంతో గ్రామల్లో జనరల్ ఎలక్షన్ వాతావరణం నెలకొంది





# బీఆర్ఎస్ హయాంలోనే పల్లెల్లో అభివృద్ధి



- కేసీఆర్ పాలనను గుర్తుచేస్తున్న ప్రజలు.
- బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించండి.
- గ్రామాలను కాంగ్రెస్ సర్కారు పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- రైతులు, మహిళలు, యువతను సీఎం రేవంత్ మోసం చేశారు
- మోసం చేసిన కాంగ్రెస్‌కు పల్లె ఓటర్లు గుణపాఠం చెప్పాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 09(సిరి న్యూస్):** బీఆర్ఎస్ హయాంలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గ్రామాలను ఆగం చేసుకోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు మెంబర్లను పంచా యతీ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరా రు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కులేదని పేర్కొన్నారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల నాయకులతో కలసి పాపన్నపేట మండలం లోని గాంధారిపల్లి, జయపురం, ఎల్లాపూర్, కొత్తపల్లి, అబ్లాపుర్, ఎన్కెపల్లి, సీతానగర్,కుర్తివాడ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలతో కలసి బతుకమ్మ ఆడారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్, వార్డు మెంబర్లను పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ పల్లెలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కేసీఆర్ పదేండ్ల పాల నలో చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో కనిపిస్తున్నాయని చెప్పారు. ఆరుగ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా ప్రజల ను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్‌కు పంచాయతీ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టాలని కోరారు. తెలంగాణలో అధికార పార్టీ నుండి సర్పంచు స్థానాలకు అభ్యర్థులను పెట్టని నియోజకవర్గం ఏదైనా ఉందంటే అది మెదకే అన్నారు. అధికార పార్టీకి సర్పంచ్ స్థానానికి క్యాండెట్లు దొరకక పోవడంతో బిజెపి పార్టీకి సపోర్ట్ చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలను గుంజుకొని అనైతికంగా కండువాలు కప్పుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పైసలు ఎలా ఖర్చు చేయాలో కూడా తెలవడం లేదని, రాష్టం మొత్తం అడుగు అంటిందని ఆయన పరిపాలనలో రాష్ట ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి ఎన్నికలకు వెళ్లడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ ఎమ్మె ల్యే మైనంపల్లి రోహిత్ రావు పరి పాటే అని ఎద్దేవ చేశారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.పల్లెలను అభివృద్ధి చేసింది కేసీఆర్ అని అన్నారు. ప్రజల కోరిక మేరకు కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయడంతో పాటు తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు.పల్లె ప్రగతి ద్వారా జిల్లాలని గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. మిషన్‌భగ ీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం,డంపింగ్‌యార్డు, నర్సరీ,పల్లె ప్రకృతివనాలు, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. గ్రామాలో ్ల పారిశుధ్య పనులకు కేసీఆర్ హయాంలో పెద్దపీట వేశారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌ను కేసీఆర్ అందజేశారు.కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికీ పల్లెల్లో కనిపిస్తున్నాయి. రేవంత్‌రెడ్డి పాలనలో పల్లెల్లో అభివృద్ధి పడకేసింది.రెండేండ్ల పాలనలో గ్రామ పంచాయతీల్లో ఎక్కడా అభివృ ద్ధి జరగలేదు. పంచాయతీలకు రూపాయి నిధులు రాలేదు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో సీఎం రేవంత్ విఫలం అయ్యారు. రూ.4వేల పింఛన్ ఇవ్వలేదు, ఆడబిడ్డలకు రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ స్కీమ్‌లో తులం బంగారం ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి ఇవ్వడం లేదని అన్నారు. మహిళలు, యువతను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఓటర్లు బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ ప్రచారంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

- గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం
- బీఆర్ఎస్ సహాయంలోనే అందిన సంక్షేమం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమానికి ఎగనామం
- సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్

మనోహరాబాద్, డిసెంబర్ 9. సిరి న్యూస్ : తనను సర్పంచ్ గా గెలిపిస్తే కాలకల్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం గ్రామంలోని పలు వాడల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ పాలనలో గడిచిన పదేళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజల అందించిన సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను మర్చిపోయిందని వివరించారు. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావు సహాయ సహకారాలతో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎగనామం చేసిందన్నారు. ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి తనను సర్పంచ్ గా అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. గ్రామంలో చదువుకున్న యువతి, యువకులకు స్థానిక పరిశ్రమలలో హర్వతలను బట్టి ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసారి తనను సర్పంచిగా గెలిపించి అవకాశం ఇస్తే ఐదేళ్లలో అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఆమె హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో ఆమె వెంట కాళ్లకల్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనా యాదవ్, నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఉంగరం గుర్తు ఓటేసి గెలిపించండి
- పార్టీల వారు బలపరిచిన ఘణపూర్ సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవి



**తూప్రాన్ డిసెంబర్ 9 సిరి న్యూస్:** తూప్రాన్ మండలంలో జరుగుతున్న స్థానిక సాధారణ ఎన్నికల్లో భాగంగా ఘణపూర్ గ్రామ నుండి అన్ని పార్టీల వారు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవి ఆశీర్వదించండి మీ అమూల్యమైన ఓటు నాకు వచ్చినటువంటి గుర్తు ఉంగరం గుర్తుకు ఓటేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదరించి దీవించాలని అభివృద్ధి చేసి చూపిస్తాను అంటున్న అందరివాడు ఘణపూర్ గ్రామ ప్రజల మనసు గెలుచుకున్న గ్రామ ముద్దుబిడ్డ ఆకుల రవి ఉంగరం గుర్తుకే మీ ఓటు అనే నినాదంతో మీ ముందుకు వస్తున్న అంటున్న ఆకుల రవి రాజకీయ పోకడ కోసం కాదు దర్జా దర్పణాల కోసం కాదు గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న ఆశీర్వదించి ఆదరించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్న ఉంగరం గుర్తు అభ్యర్థి ఆకుల రవి సర్పంచ్ అభ్యర్థి జై ఘణపూర్ జై జై ఘణపూర్ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ గ్రామంలోని గ్రామస్తులతోనే కలిసి ఉంటాను నన్ను ఆశీర్వదించండి ఉంగరం గుర్తుకే మీ ఓటు .












# రోడ్డు ప్రమాదంలో కార్మికురాలు మృతి

• పలువురికి గాయాలు

**నార్సింగి, డిసెంబర్ 9 (సిరి న్యూస్) :** జాతీయ రహదారి 44 పై చెట్ల చెత్తను తొలగిస్తుండగా వాహనం ఢీ కొట్టి కార్మికురాలు మృతి చెందగా పలువురు గాయ పడిన సంఘటన మండల పరిధి లోని జాతీయ రహదారి 44 వల్లూరు శివారులో జరిగింది. ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన గూన సత్తెమ్మ (49) గత రెండు సం గా జీఎంఆర్ రోడ్డు మెయింటెనెన్స్ కాంట్రాక్టర్ వద్ద కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేస్తుంది. మంగళవారం రోజు మాదిరిగా విధులకు హాజరైన సత్తెమ్మ వల్లూరు వద్ద జాతీయ రహదారి 44 పై డివైడర్ పై ఉన్న పూల చెట్ల వద్ద సఫాయి పనికి వెళ్ళింది. ఈ క్రమంలో సత్తెమ్మ ఉ 11:40 గం లకు చెత్తను రోడ్డు పక్కగా వేయడానికి వెళుతుండగా నిజామాబాద్ వైపు నుంచి హైదరా బాద్ వైపు వెళుతున్న ఇన్నోవా కారు ను డ్రైవర్ అతివే గంగా, అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న అటో ను ఢీ కొట్టగా, అటో రోడ్డు కు పక్కగా ఉన్న సత్తెమ్మ ను ఢీ కొట్టింది. ఆటో ను కారు బలంగా ఢీ కొట్టడం వల్ల ఆటో తో సహా సత్తెమ్మ ఎగిరి రోడ్డు పక్కన గల గుంతలో పడిపోయారు. ప్రమాద తీవ్రత వల్ల ఎగిరి గుంతలో పడిన సత్తెమ్మ కు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందగా, అటో లో ప్రయాణి స్తున్న అటో డ్రైవర్ హాలావత్ సుధాకర్, ప్రయాణికులు స్వరూప, స్వప్న, దుర్గయ్య లకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ కారును రోడ్డు పై వదిలి పారిపోయాడు. గాయపడిన వారిని చేగుంట లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుం డగా, ప్రమాదం లో మరణించిన సత్తెమ్మ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. ఆటోను ఢీ కొట్టిన కారు పై "నిర్మల్ జిల్లా ఎన్నికల సాధారణ పరి శీలకులు" అని బోర్డు ఉంది.






# కేసీఆర్ దీక్షా ఫలితమే తెలంగాణ

• కెసిఆర్ దీక్ష లేకుంటే డిసెంబర్ 9 ప్రకటన లేదు

• మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

## సిద్దిపేట లో దీక్షా విజయ్ దివస్

**సిద్దిపేట, సిరిన్యూస్):** తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో అనే నినాదం తో తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ గారు 11 రోజులు పాటు చెప్పట్టిన దీక్ష కు డిసెం బర్ 9,2009 తెలంగాణ ప్రకటన ఒక చరిత్ర అని మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు లు అన్నారు.. బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి సూచన తో సిద్దిపేట లో పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు పణంగా పెట్టి 11రోజులు దీక్ష చేపట్టారు అని నవంబర్ 29 న దీక్ష కు పునుకొన్నారు.. డిసెంబర్ 9 నాడు నాటి కేంద్ర ప్రభుత్వం కెసిఆర్ దీక్ష కు దిగొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిందన్నారు.. కెసిఆర్ దీక్ష లేకుంటే డిసెంబర్ 9 ప్రకటన లేదని.. కెసిఆర్ దీక్షా ఫలితమే ఈ ప్రకటన అని వారన్నారు.. యావత్ తెలంగాణ ప్రజలను ఒక్కటి చేసి తెలంగాణ సాధించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అన్నారు.. రాజ్యాంగ స్పూర్తి ప్రదాత అంబేద్కర్ గారి ఆశ యాలకు అనుగుణంగా కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష లు. నీళ్లు.. నిధులు.. నియమాకాలు దిశగా రాష్ట్రం సాధించారని.. కెసిఆర్ పదేళ్ల ప్రభుత్వం లో గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసారున్నారు. తెలంగాణ బీడ భూములను పచ్చని మగాణాలుగా చేసారని చెప్పారు.. అలాంటి తెలంగాణ ను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు పునాదుల మీద ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నారని చెప్పారు.. కెసిఆర్ నాయకత్వం లో పదేళ్ల పాటు ప్రజా విజయం వైపు అడుగులు వేస్తే నేడు ప్రజలను వంచిస్తూ అబద్దాలతో మోసం చేస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిప డ్డారు.. దీక్షా విజయ్ దివస్ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రం లోని కోటిలింగాల దేవాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం కు పాలాభిషేకం నిర్వహించి పూలతో వందనం సమర్పించారు... అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి లో పండ్ల పంపిణీ నిర్వహించారు.. తరువాత రాజ్యాంగ స్పూర్తి ప్రదాత అంబేద్కర్ విగ్రహా నికి ఘనంగా నివాళ్లు అర్పించారు.. నాటి కెసిఆర్ దీక్షా, ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకున్నారు.. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనక రాజు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయిరాం, కాముని శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలమల్లు, పాపయ్య, కనకరాజు, ఆంజనే యులు, మేర సత్యనారాయణ, కరాటే కృష్ణ, ఇర్షాద్ హుస్సేన్ మున్సిపల్ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ



- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్09(సిరి న్యూస్) :** తెలంగాణ ఇచ్చిన దేవత ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధి అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ అన్నారు. డిసెంబర్ 9 సోనియమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ ఆధ్వర్యంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం చంద్రపాల్ మాట్లాడుతూ 12 వందల మంది అమరవీరుల ఆత్మ బలిధానాలను గుర్తించి చలించిపోయి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగు అవుతుందని తెలిసినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ అన్నారు. నెహ్రూ మెదలుకొని సోనియా గాంది వరకు దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. వారిది త్యాగాల కుటుంబం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ రాగి అశోక్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్,మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ. మంగ కృష్ణ గౌడ్,మంగ రమేష్ గౌడ్,బట్టి సులోచన, కాంగ్రెస్ నాయకులు స్వరూప,హరిత, జ్యోతి, గోదాల సాయి,ఉమర్, గోదాల కృష్ణ, లాలు, మన్సూర్, గాడి రమేష్, దేవుల నాయక్, ప్రవీణ్ కుమార్, అమర్, మజాబిన్, చింతల శీను. తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ ఉపసంహరణ కేంద్రాల పరిశీలన

**వెల్దుర్తి, డిసెంబర్ 09,(సిరి న్యూస్) :** పంచాయితీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థుల నామినేషన్ల ఉపసమరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును ప్రతి పౌరుడు ఎన్నికల్లో నిలబడిన వ్యక్తులకు ఓటేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి చేసే వ్యక్తులకు ఓటు వేసి ఎన్నుకోవాలని సూచించారు. సర్పంచి వార్డు మెంబర్లు ఓటర్లను మద్యం డబ్బు పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవడానికి ప్రతి ఒక్కరు సమిష్టింగా కృషి చేసుకుందామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నామినేషన్ల గడువు ముగియడంతో సర్పంచి వార్డ్ మెంబర్ల అభ్యర్థుల గుర్తులను కేటాయింపు బ్యాలెట్ పేపర్లపై ముద్రణ నిబ్బదల ప్రకారం జరిగే లాగా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని సర్పంచ్ పదవులు వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో ఉమాదేవి మరికొంత మంది ఉన్నారు.



# ముమ్మరంగా వాహనాల తనిఖీ

- చిలిపిచేడ్ డిప్యూటీ ఎమ్మార్వో సింధుజ, జూనియర్ అసిస్టెంట్ అఖిల్, ఆర్ఐ సునీల్ చౌహాన్



**చిలిపిచేడ్ డిసెంబర్,9(సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండల కేంద్రంలో డిప్యూటీ ఎమ్మార్వో సింధుజ అకస్మాత్తుగా ప్రధాన రహదారి చిట్కుల్ చౌరస్తా వద్ద జోగిపేట్ టు మెదక్ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. ఎలక్షన్ సమయంలో మంగళవారం పంచాయతీ ఎన్నికల సందర్భంగా వాహనాల్లో మద్యం పంచాయతీ ఎన్నికల సందర్భంగా వాహనాల్లో మద్యం, డబ్బు 50 వేలు ఎక్కువ మొత్తంలో డబ్బులు అక్రమంగా సరఫరా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ ఎమ్మార్వో సింధుజ, ఆర్ఐ సునీల్ చౌహాన్, మండల జూనియర్ అసిస్టెంట్ అఖిల్ , తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో మద్యం కూడా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. వాహనాలు తనిఖీలు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ దుర్గయ్య ఉన్నారు..

# మద్యం పట్టివేత




**నార్సింగి, డిసెంబర్ 9 (సిరి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మండల ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ సభ్యులైన ఆర్.ఐ శ్రీధర్, ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్, వీడియో గ్రాఫర్ వేణు గోపాల్ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నార్సింగి-మీర్జా పల్లి మార్గంలో మధ్యాహ్నం 3 గం లకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 5 కార్టన్ల మద్యం క్వార్టర్లు (2 ఐబీ, 3 మాక్ డవల్స్) ను పట్టుకున్నారు. అనంతరం నార్సింగి-నర్సంపల్లి మార్గం లో తనిఖీలు నిర్వహిస్తుండగా 4:20 గం లకు నర్సంపల్లి వైపు వెళుతున్న ఆటో ను తనిఖీ చేశారు. ఆటోలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 3 కార్టన్ల ఐబీ క్వార్టర్ మద్యం బాటిళ్లు, 1 కార్టన్ కింగ్ ఫిషర్ బీర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలో స్వాధీనం చేసుకున్న మొత్తం 69.12 లీటర్లు ఉన్న 8 క్వార్టర్ల మద్యం (384 క్వార్టర్లు) 7.8 లీటర్లు ఉన్న 1 కార్టన్ బీర్లు (12) మద్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించగా, పంచనామా నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్న కారు డ్రైవర్, ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బీమరి సృజన హెచ్చరించారు.



# సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు విజయానికి మెట్టు

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రొనీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ

**పటాన్ చెరు, డిసెంబర్ 9 (సిరి న్యూస్)** : విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా సులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రొనీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కుల్లో భద్రతా సవాళ్లు, సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తి నిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకుగా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు సాంకేతికత మొత్తం జీవిత చక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు. సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు, అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించు కోవాలని ఆయన సూచించారు. డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నింటిని వదిలేయడం కూడా అవశ్యమన్నారు. సంచార్




సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురి చేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథా చారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎలక్షన్ నామినేషన్ వేసిన వారికి గుర్తులు కేటాయింపు

- గుర్తులు పరిశీలించడానికి వచ్చిన ఆర్డీఓ మైపాల్ రెడ్డి





**చిలిపిచేడ్ డిసెంబర్ 9( సిరి న్యూస్)** : చిలిపిచేడ్ మండలంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. పోటీలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు. డిసెంబర్ 17న ఉదయం పోలింగ్ నిర్వహిస్తామని అదే రోజు ఫలితాలు విడుదల చేసి ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఎమ్మార్వో సహదేవ్, ఎం పి విట్టల్, రెవెన్యూ అధికారులు ఎలక్షన్ సమయంలో అధికారులు ప్రజలకు ఇబ్బంది పడకుండా చూడాలని ఆదేశించారు.

## సుపరిపాలన అందించడమే బీఆర్ఎస్ లక్ష్యం

- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి





**పెద్ద శంకరంపేట డిసెంబర్ 9 సిరి న్యూస్)** : నారాయణఖేడ్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు.. పేట బస్ స్టాప్ నుండి కూరగాయల మార్కెట్ భవాని కమాన్ మధ్యరంగం గాంధీ చౌక్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు.. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అతిపెద్ద గ్రామపంచాయతీ అయినా శంకరంపేటలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జంగం రేణుక శ్రీనివాస్ కి మద్దతుగా బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో జంగం శ్రీనివాస్ ఎంపీపీగా, సర్పంచుగా శంకరంపేట పట్టణానికి అనేక అభివృద్ధి పనులు చేశారు అని జంగం శ్రీనివాస్ ప్రజల మనిషి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, జిల్లా నాయకులు అవుసుల భవాని నరసింహాచారి, తదితరులు ఉన్నారు..

# సకల హంగుల బడి





**పటాన్ చెరు, డిసెంబర్ 9 (సిరి న్యూస్)**: ప్రయోగాత్మకంగా జిల్లాలో 29 ఎంపిక ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మార్పులు తీసుకొచ్చేందుకు విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఎల్ కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యా బోధన అందించేందుకు మండలానికి ఓ ఉత్తమ బడి పేరుతో ఎంపిక చేసింది. రాష్ట్రంలో ఐదు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా జిల్లాకు అవకాశం కల్పించడం విశేషం, కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాలతో మండలానికి ఓ బడి చొప్పున మొత్తం 20 పాఠశాల పేర్లను ప్రభుత్వానికి సంపించారు.

**మారనున్న రూపురేఖలు**

జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఒకే ప్రాంగణంలో ఉన్న వాటికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇందులో ఎల్ కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధన తో పాటు అన్ని వసతులు కల్పిస్తారు. డిజిటల్ తరగతులు, పూర్తి స్థాయి వైఫై, బెంచీలు, తరగతి గదుల ఆధునీకరణ, తదితర వాటిని చేపడతారు. ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో ఉంటారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.

**అన్ని వసతులు కల్పిస్తాం**

**వెంకటేశ్వర్లు**
**జిల్లా విద్యా శాఖ అధికారి**

ఉత్తమ పాఠశాలలుగా మండలానికి ఒకటి చొప్పున ఎంపిక చేశాం. కార్పొరేట్ విద్యాలయాల తరహాలో వీటిని తీర్చిదిద్దుతాం. వసతులు కల్పిస్తాం, ఎల్ కేజీ నుంచి ఇంటర్ వరకు ఇక్కడ బోధిస్తారు.

**జిల్లాలో ఎంపిక చేసినవి**

బీరంగూడ (అమీన్పూర్), డాకూర్ (అందోలు), శివ్వం పేట (చౌటకూర్), గుమ్మడి దల, దౌల్తా బాద్ (హత్నూర), కుప్పా నగర్ (ఝరాసంగం), చెట్లపోతారం (జిన్నారం), కల్హేర్, చెర్యాల (కంది), కుగ్గి, దిగ్వాల్ (కోహీర్), మనూరు, తొగర్ పల్లి (కొండాపూర్). మొగుడం పల్లి, ముని పల్లి, నాగల్ గిద్ద, హన్మంత రావుపేట (నారాయణ ఖేడ్), నిజాంపేట, హద్నూర్ (న్యాల్కల్), రుద్రారం (పటాన్ చెరు), పుల్కల్, సింగీతం (రాయికోడ్), రామచంద్రాపురం, ఆత్మ, కూర (సదాశివపేట) జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల (సంగారెడ్డి), కడ్పల్ (సిర్గాపూర్), తడ్కల్ (కంగ్టి), మర్వెల్లి (వట్పల్లి), శాంతి నగర్ (జహీరాబాద్) జడ్పీ ఉన్నత పాఠశాలలు ఎంపిక చేశారు.



# ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**పటాన్ చెరు, డిసెంబర్ 9 (సిరి న్యూస్)** ; తెలంగాణ రాష్ట్ర సాధనకు చారిత్రాత్మక విజయంగా నిలిచిన డిసెంబర్ 9 తేదీని 'విజయ్ దివస్'గా రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు పిలుపు మేరకు సందర్భంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ శ్రేణులు విజయ్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గం పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 9 దీక్ష దివస్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజని పేర్కొన్నారు. తెలంగాణ కోసం చేపట్టిన నిరాహార దీక్షలు ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిలించాయని అన్నారు. కే.సీ.ఆర్ ధైర్యం, అచంచల నిబద్ధత రాష్ట్ర సాధనకు మూల శక్తిగా నిలిచిందనీ గుర్తుచేశారు. ఉద్యమ కారుల త్యాగాలు, విద్యార్థుల ప్రాణ త్యాగాలు, ప్రజల మద్దతు, ఇవి తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాది అని తెలిపారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఉద్యమ స్ఫూర్తిని నిలుపుకుని ప్రజల అభ్యున్నతికి అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. దీక్షతో ప్రారంభమైన ఈ ఉద్యమం బీఆర్ఎస్ పాలనలో వరుస విజయాలకు దారి తీసిందని ఇవే తెలంగాణకే గర్వ కారణం గా చెప్పుకోవచ్చన్నారు. పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... విజయ్ దివస్ తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. కే.సీ.ఆర్ నిరాహార దీక్ష, ఉద్యమ కారుల త్యాగాలు, బీఆర్ఎస్ పార్టీ పోరాటమే తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రధాన శక్తి అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం నిబద్ధత తో ముందుకు సాగాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, పాల్గొని దీక్ష దివస్ ప్రాధాన్యత, ఉద్యమ త్యాగాలు, బీఆర్ఎస్ పోరాట స్ఫూర్తి గురించి మాట్లాడారు. తర్వాత పటాన్ చెరు ప్రభుత్వ

- **పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, ఆదర్శ్ రెడ్డి, మాదిరి పృథ్వీరాజ్**

దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయ్ దివస్ కార్యక్రమంలో పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి తో పాటు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, సోమిరెడ్డి, తొంట అంజయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,జగదీష్, యూనూస్, పరమేష్, మాదిరి పృథ్వి రాజ్, కృష్ణ క్రాంత్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



**సదాశివపేట. డిసెంబర్ 9 (సిరి న్యూస్) :** నంది కంది గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చింత ప్రభాకర్ లు గ్రామాలలో పర్యటించి సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన గుర్తులను గుర్తు చేస్తూ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందికంది గ్రామంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు పలికిన స్వాగతినికి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రచారం ర్యాలీ లాగ లేదు. విజయోత్సవ ర్యాలీలగా ఉందన్నారు. 2009 నుంచి నందికంది గ్రామ ప్రజలు నావెంటే ఉంటూ నాకు పెద్ద మెజారిటీ ఇస్తున్న మీకు శిరస్సు వంచి నమస్కారాలు. అన్ని వర్గాల ప్రజలకు మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికిన సర్పంచ్ ,వార్డు మెంబర్ లను గెలిపించుకోవాలి. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం కావాలి. నిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఎలాంటి సమస్యల ఉన్న నేను ఉంటా అంటూ భరోసా కల్పించారు. గ్రామాల అభివృద్ధికి పూర్తి మద్దతు సహాయం ఉంటుంది. ఎవ్వరు ఏ రకంగా రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేసిన రెచ్చిపోకుండా సమన్వయంతో మన అభ్యర్థులను గెలిపించుకోవాలి. 11న విజయోత్సవ ర్యాలీలు జరుపుకుందామన్నారు. ఈకార్యక్రమంలో టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, చింత సాయినాథ్, కుందెన రాజు లు పాల్గొన్నారు.

## జోగిపేటలో సోనియమ్మ జన్మదిన వేడుకలు

- **2013లో పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి బిల్లు అమలు చేయించిన ఘనత సోనియమ్మదే**
- **17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు**




**అందోల్ డిసెంబర్ 9 (సిరిన్యూస్) :** తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం జోగిపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు సోనియా గాంధీ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.హనుమాన్ చౌరస్తాలోనీ దుకాణాలలో,అభిమానులకు స్వీటు తినిపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భముగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ సోనియా గాంధీ 2004 నుండి 2014 వరకు యూపీఏ చైర్ పర్సన్ గా పనిచేసిన సమయములో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని ఆమె హయంలోనే పార్లమెంటులో ఎన్ఆర్ఈజీఎస్, సమాచార హక్కు చట్టం,గృహహింస వంటి చట్టాలను ప్రవేశపెట్టి దేశప్రజల మన్ననలు పొందినారు. తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు 2013 లో పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి బిల్లు అమలు చేయించిన ఘనత ఆమెకే దక్కుతుంది అని తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలి







పోతుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్ దుర్గేశ్,శరత్ బాబు ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు, యాదయ్య,ఖలీద్,నాయకులు గుర్రపు కృష్ణ, బేగారి అనిల్, ఆకుల నందు,భాస్కర్,అబ్బాస్ అలీ,గోహేర్ అలీ,అక్బర్,ఖాజా,పోచయ్య, చోటు నశీర్,వెంకటేశం,వీరేశం తదితరులు పాల్గొన్నారు..




Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.